

త్రిపురారంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి భవాని

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సతీమణి భవాని

త్రిపురారం, నవంబర్ 16: రాష్ట్రంలో, నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే భగత్‌మార్ సతీమణి నోముల భవాని అన్నారు. గురువారం మండలంలోని సత్యంపాడుతండా, లక్ష్మితండా, గుడితండా, వస్రాంతండా గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేసి భగత్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంతకుముందు దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు జీవితం భారంగా ఉండేదని అన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రతిఒక్కరికి పింఛన్ అందేలా చేశారని తెలిపారు. దివ్యాంగుల పాలిటి ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి సకల వసతులు కల్పిస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్న నోముల భగత్ కారు గుర్తుపై ఓటేసి మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు డైరెక్టర్ మడుపు వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రవినాయక్, నగార లచ్చు, మండల మహిళ అధ్యక్ష, కార్యదర్శులు మాద ధనలక్ష్మి, గగ్గనపల్లి వనజ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చందునాయక్, నాయకులు మాద వెంకటేశ్వర్లు, లావూడి సేవా, బాలునాయక్, సో మ్లానాయక్, పామోజు లింగయ్య, రాగ్యా, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జయవీర్ నాన్ లోకల్.. భగత్ పక్కా లోకల్

- ఎన్నికల అఫిడవిట్‌లో హైదరాబాద్ అడ్రస్ ఇచ్చిన జయవీర్‌రెడ్డి
- అనుముల ఇంటి నంబర్ పొందుపర్చిన నోముల భగత్
- నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేదెవరో తేలిందంటూ స్థానికంగా చర్చ

నిడమనూరు, నవంబర్ 16: నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎన్నిక బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జయవీర్‌రెడ్డి నాన్ లోకల్ కాగా బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ పక్కా లోకల్. జయ వీర్ రెడ్డి సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో ఇంటి నెం.8-2-293/జె 111 ప్లాట్ నెం. 564/A38 రోడ్ నెం.92, జూబ్లీహిల్స్, హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు వివరాలను పొందుపర్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కుమార్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించిన అఫిడ విట్‌లో అనుముల మండలం ఇబ్రహీంపేట శివారులోని న్యూసాయి బృందావన్ కాలనీ, ఫ్లాట్ నెం.33,34లో నివాసం ఉంటున్నట్లుగా వివరాలను పొందుపర్చారు. అభ్యర్థుల స్థానికతపై ప్రస్తుతం చర్చ జరుగుతుంది. ఎన్నికల ప్రచారంలో తరుచూ జయవీర్ రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భగత్‌పై స్థానికేతరుడంటూ విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. గత ఉప ఎన్నికల్లోనూ భగత్ ఎన్నికల అఫిడవిట్‌లో ఇదే చిరునామాను నమోదు చేశారు. కాగా మాజీ మంత్రి జానారెడ్డి జూబ్లీహిల్స్ నివాసం చిరునామాను పేర్కొనడం అప్పట్లో చర్చనీయాంశమైంది. తాజాగా ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్న జయవీర్‌రెడ్డి హైదరాబాద్‌లో నివాస చిరునామా పేర్కొనడం హాట్ టాపిక్‌గా మారింది. నియోజకవర్గంలో ఓటు హక్కు మాత్రమే ఉన్న జయవీర్ హైదరాబాద్‌లో నివాసముంటూ ఇక్కడ స్థానికుడు ఎలా అవుతాడో చెప్పాలంటూ బీఆర్ఎస్ శ్రేణులు సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులు వైరల్‌గా మారి ఆలోచింపజేస్తున్నాయి. హైదరాబాద్‌లో వ్యాపారాలు చేసే జయవీర్ భగత్ స్థానికతపై విమర్శలు చేయడం తగదని బీఆర్ఎస్ నాయకులు హితవు పలికారు. ప్రజలకు అందుబాటులో ఉండేదెవరో ఎన్నికల అఫిడవిట్‌లో నివాస చిరునామా రుజువు చేస్తున్నది.

## ఎమ్మెల్యే భగత్ గెలుపునకు కృషి చేస్తాం

- 7వ వార్డు కౌన్సిలర్ ఇందిరాగౌడ్



మాట్లాడుతున్న కౌన్సిలర్ నిమ్మల ఇందిరాగౌడ్

నందికొండ, నవంబర్ 16: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గెలుపునకు కృషి చేస్తామని 7వ వార్డు కౌన్సిలర్ నిమ్మల ఇందిరా గౌడ్ అన్నారు. నందికొండ హిల్‌కాలనీ తమ నివాసంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము పార్టీ మారాలని కొందరూ కుట్రలు చేస్తున్నారని తెలిపారు. తాము ఉన్నంతకాలం బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతా మని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో పనిచేస్తూ కొందరు పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరిస్తు న్నారన్నారు. ఈ విషయాన్ని పార్టీ పెద్దల దృష్టికి తీసుకుపోతామని అన్నారు. పార్టీ మారుతున్నాయని వస్తున్న వార్తల్లో నిజం లేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకుడు నిమ్మల కొండయ్య ఉన్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- 24గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణయే
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్
- కాంగ్రెస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలి: ఎమ్మెల్సీ కోటిరెడ్డి
- గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించింది బీఆర్ఎస్‌యే
- ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్
- తిరుమలగిరిలో ఎన్నికల ప్రచారానికి ఘన స్వాగతం



రంగుండ్లలో ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

తిరుమలగిరి(సాగర్), నవంబర్ 16: మరోసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని రంగుండ్ల గ్రామం తూటిపేటతండా, గాత్‌తండా, నాగార్జునపేట, జమ్మన కోట, చింతల పాలెం, నాయకునితండాల్లో భగత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో డప్పు చప్పుళ్లతో, కోలాట బృందాలతో ప్రజలు భగత్‌కు స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే భగత్‌పై పూలవర్షం కురిపించారు. జై తెలంగాణ, జై కేసీఆర్ అంటూ నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 2014 నుంచి 2018 వరకు ఎలా ఉంది పరిస్థితి, 2018 నుంచి 2023 వరకు పరిస్థితులు ఎలా ఉందనేది గిరిజనులు ఆలోచించాలన్నారు. తండాలను పంచాయ తీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని కొనియాడారు. బీఆర్ఎస్ పాలనలో తండాలు ప్రగతిబాట పట్టాయని అన్నారు. రైతులకు 24గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణయే అని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందుతున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్‌ను మూడో సారి ముఖ్యమంత్రిగా చేస్తే రైతుబంధు ఎకరాకు రూ.16 వేలను అందించనున్నట్లు తెలిపారు.

### కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మొద్దు

కాంగ్రెసోళ్ల మాయమాటల నమ్మి ప్రజలు మోసపోవద్దని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. రైతులకు 3గంటల కరెంటు ఇస్తామన్న కాంగ్రెస్ కావాల్నా.. 24గంటల ఉచిత కరెంటు ఇచ్చే కేసీఆర్ కావాల్నా.. ప్రజలే నిర్ణయించా లన్నారు. బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు ప్రజలే బాస్‌లు అని చెప్పారు. కాంగ్రెసోళ్లకు ఢిల్లీ గులాములు బాస్‌లని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏంకావాలో ఉద్యమ, ప్రజా నాయకుడు సీఎం కేసీఆర్‌కు తెలుసు అని అన్నారు.

### గిరిజనులకు బీఆర్ఎస్‌తోనే లబ్ధి

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గిరిజనులకు లబ్ధి చేకూరిందని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. గతంలో గిరిజనులను ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. తిరుమలగిరి మండలంలో 20మందికి పైగా గిరిజన సర్పంచ్‌లు ఉండడం సంతోషించదగ్గ విషయమన్నారు. హాలియా పట్టణంలో ఎకరం భూమిలో సుమారు రూ.3కోట్లతో గిరిజన భవనం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, జడ్పీటీసీ సూర్యభాష్యనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావునాయక్, ఏఐబీఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు భిక్షానాయక్, మండల అధ్యక్షుడు పిడి గం నాగయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అల్లి పెద్దిరాజు, తిరుమల్, నాసర్‌రెడ్డి, బాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రమణరాజు, బాలాజీ నాయక్, కోట్యానాయక్, బాబురావు, భాష్యా, నందా, శ్రీను, రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### మే నెలలోపు నెల్లికల్ లిఫ్ట్ పూర్తి చేస్తాం

తిరుమలగిరి(సాగర్): మే నెలలోపు నెల్లికల్ లిఫ్టు పనులు పూర్తి చేసి సుమారు సుమారు 25వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని నెల్లికల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. అంతకు ముందు బట్టువెంకన్నబావితండా, సపావత్ తండా, గోడుమడక, చెన్నాయిపాలెం, ఇర్కితండా, జాల్‌తండా, చెంచువానితండా, మూల తండా, పిల్లిగుండ్లతండా, ఎర్రచెరువు తండాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రచారం నిర్వహించారు. వారి వెంట నెల్లికల్ ఎంపీటీ సుజాత పాండునాయక్, ఆయా గ్రామాల సర్పం చ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



రంగుండ్లలో ఎన్నికల ప్రచారానికి హాజరైన ప్రజలు

## నోముల భగత్ గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

గుర్రంపోడు, నవంబర్ 16: నాగార్జున సాగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. గురువారం ఉట్లపల్లిలో బీఆర్ఎస్ నాయకులు మల్లోజు శ్రీనివాస్ చారి, షేక్ అమీర్,మల్లోజు నాగార్జునాచారి, షేక్ ఖుసుర్, షేక్ రసూల్, రొండి మల్లయ్య, రొండి వెంకటయ్య, రొండి నర్సింహ్మాతో పాటు పలువురు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మైలాపురం యాదయ్య, షేక్ నజీర్, షేక్ గఫూర్, షేక్ ఇమామ్ అలీ, షేక్ సైదా, షేక్ నజీర్, షేక్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.



ఉట్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## 19 నుంచి కోట మైసమ్మ బ్రహ్మోత్సవాలు



ఉత్సవాలకు ముస్తాబైన కోట మైసమ్మ ఆలయం

నిడమనూరు, నవంబర్ 16: కోటమైసమ్మ అమ్మవారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ ఈఓ నవీన్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏటా కార్తీక మాసంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ఈ నెల 19వ తేదీ నుంచి మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. 19న వేకువ జామున సుప్రభాత సేవ, ప్రాతఃకాల పూజ, గణపతి పూజతో వేదపండితులు బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు. చండీహోమం, మహాపూర్ణాహుతి, 20న బలిహరణ, నైవేద్య సమర్పణ, 21న అమ్మవారికి బోనాలు, దీపోత్సవంతో ఉత్సవాలు ముగిస్తున్నట్లు ఆయన చెప్పారు.